జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, 3, జులై 2024 | 7 పేజీలు

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి



**క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి**
**పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి**
**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం సకాలంలో అందించాలి**
**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాంచందర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రాజన్నసిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలనీ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు.

5లో..

## జిల్లా పరిషత్ సమావేశంలో అధికారులను నిలదీసిన

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

2లో..

**దళిత బంధు రెండవ విడత నిధులు ఫ్రీజింగ్ తీయాలి**
**డీఈఓ ను సస్పెండ్ చేయాలంటూ నిరసన**
**ఎమ్మెల్యేగా విద్య అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించే అర్హత మాకు లేదా?**
**ఎంఈఓ లకు నోటీసులు ఇచ్చి విధుల నుండి తొలగిస్తారా?**
**జిల్లా పరిషత్ సమావేశంలో మండిపడ్డ కౌశిక్**

**జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ - గణపతి మంగళవారం నిర్వహించారు..ఈ సర్వసభ్య సమావేశంలో హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో దళితులకు పైలట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన దళిత బంధు నిధులను రెండో విడత 5 లక్షల రూపాయలు ఫ్రీజింగ్ లో పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.




## ఆపరేషన్ ముస్కాన్ - ఎక్స్ నిర్వహణ పై సీపీ సమీక్ష



- "దర్పన్" అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ తో తప్పిపోయిన పిల్లల గుర్తింపు
- బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్
- బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బంది నియమకం

6లో..

## ధరణి సమస్యలకు మోక్షం ఎప్పుడు




5లో..

**శంకరపట్నం, జూలై 2 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరణి సమస్యలకు ఓ నెల రోజులు రెవెన్యూ స్పెషల్ డ్రైవ్ లు పెట్టిన.. వారం వారం వీడియో కాన్ఫరెన్స్ లు పెట్టిన రైతుల సమస్యలకు పరిష్కారం లభించడం లేదు ప్రభుత్వం ఎంత చెప్పినా అధికారుల మధ్య సమన్వయ లోపం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది తాసిల్దార్ల మొదలు సిసిఎల్ కార్యాలయం వరకు పరిష్కారానికి కాకుండా డాష్ బోర్డ్ క్లియరెన్స్ కె అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఒక్కొక్కరి ఫైళ్ళు నాలుగైదు సార్ల రిజెక్ట్ చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

**బాధితులకు అండగా నిలవాలి..**
**పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లే..**
**ఆ సంకల్పంతో పని చేయండి..**
**పేదల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి..**
**బ్యాక్ లాగ్ పోస్టులు, పదోన్నతులపై వివరాలు అందించాలి..**
**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్**
**కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష**
**పలు అంశాలపై దిశా నిర్దేశం**




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసులు సత్వరమే స్పందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు. బాధితులకు అండగా నిలవాలని సూచించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి, ఎస్సిఎస్సి డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, రీసర్చ్ ఆఫీసర్ డీ వరప్రసాద్ తో కలిసి జాతీయ కమిషన్ సభ్యుడు రామచందర్ జిల్లాలో ఎస్సీల సంక్షేమం, తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కొక్క శాఖ వారీగా సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో 2018 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే నమోదు చేసేలా ఒక చట్టాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ మేరకు పోలీస్ అధికారులు వెంటనే కేసులు బుక్ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే కరీంనగర్ జిల్లాలో బ్యాక్ లాగ్ పోస్టుల వివరాలు, పదోన్నతులకు సంబంధించిన వివరాలు 15 రోజుల్లోగా అందించాలని ఆదేశించారు. నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు చేయూత అందించేందుకు రుణాలందించాలని పేర్కొన్నారు. వారికి ఇబ్బందులు కలిగించొద్దని, పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లేనని ఆ సంకల్పంతో అధికారులు పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం జరగడంతో పాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో గుడుంబా విక్రయాలను పూర్తిగా నియంత్రించాలని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులంతా చట్టాలను గౌరవించాలని, తనకు ప్రోటోకాల్ పాటించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీల ఆర్థిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నామని తెలిపారు. అసైన్డ్ భూములకు చట్టపద్ధత కల్పించి పాస్ బుక్కులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, సిపిఓ కొమురయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**అన్యాయం జరిగితే ...** మా దృష్టికి తీసుకురండిలి జిల్లాలో ఎస్సీలకు సంబంధించిన భూముల సమస్యలతో పాటు వివిధ అంశాలపై అన్యాయం జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ సూచించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగవంతం చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఎస్సీల పేదల భూములు ఎవరైనా ఆక్రమించినా, లాక్కున్న తమ దృష్టికి తీసుకు రావాలని, దీనిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలను దూషించినా, వారి ఇంటి ముందు చెత్త వేసినా ఫిర్యాదు చేసే అధికారం వారికి ఉన్నదని తెలిపారు. జిల్లాలో బ్యాక్లాగ్ పోస్టులు, పదోన్నతుల వివరాలను 15 రోజులు సమర్పించాలని ఆదేశాలు అందించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ కమిషన్ కీలక రోల్ గా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎస్సీల సంక్షేమం కోసం అన్ని అంశాలపై సమీక్ష నిర్వహించామని చెప్పారు

# జిల్లా పరిషత్ సమావేశంలో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి




హుజురాబాద్ నియోజకవర్గం లో సుమారు 20వేల మంది లబ్ధిదారులకు దళిత బంధు మంజూరు కాగా ఇందులో మరో మూడు వేల మంది లబ్ధిదారుల వరకు రెండవ విడత డబ్బులు రావాల్సి ఉందని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు..శాసనసభ్యునిగా హుజురాబాద్ నియోజకవర్గం లో పాఠశాలల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహిస్తే ఈ సమావేశానికి మీరు ఎలా వెళ్తారు అంటూ ఎంఈఓ లను డీఈవో ప్రశ్నించారు. ఈ విషయమై ఏం ఈ వో లకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఇలా నోటీసు ఇచ్చే హక్కు డీఈవోకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. డీఈవో రిటైర్మెంట్ దగ్గరలోనే ఉంది. ఈ విషయమై తప్పకుండా కోర్టుకు వెళ్తానని ఇది హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని అన్నారు...జిల్లాలో పాఠశాలల పనితీరుపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష సమావేశాన్ని మంత్రిగారు నిర్వహించాల్సింది పోయి సిగ్గు లేకుండా నియోజకవర్గంలో నేను సమీక్ష సమావేశం పెట్టుకుంటే ఎంఈఓ లకు నోటీసులు ఇస్తారా? ఈ విషయమై డీఈవోను వెంటనే సస్పెండ్ చేయాలి. ఇందుకు సంబంధించి సమావేశంలో తీర్మానం కూడా ఆమోదించాలి. జిల్లా కలెక్టర్ గారు కూడా దీనికి సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యేగా సమావేశం నిర్వహించడం నా యొక్క హక్కు. ఒక బాధ్యత కలిగిన ఎమ్మెల్యేగా విద్యార్థులకు పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నాయా వసతులు ఉన్నాయా భోజనం మంచిగా పెడుతున్నారా పుస్తకాలు ఇచ్చారా యూనిఫారాలు ఇచ్చారా అన్నది తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందా? లేదా? డీఈవో ఎంఈఓ లకు ఎలా నోటీసు ఇచ్చారు? ఎంఈఓ లను బాధ్యత నుండి ఎందుకు తప్పించారు? ఇది అందరూ ప్రజాప్రతినిధులను అవమానించడమే అని మండిపడ్డారు..డీఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు..వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు..ఈ విషయమై తీర్మానం చేయాలంటూ సమావేశంలో బైఠాయించారు..




## మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నర్సింగోజులి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



మంగళవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మంత్రి గారిని కలిసి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 2008 లో కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన శాతవాహన యూనివర్సిటీకి వీసీ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించ లేదని ఈసారైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు చొరవ చూపి శాతవాహన యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.దానికి మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నర్సింగోజు,సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూపా, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి మృతురాల కుటుంబీకులు పరామర్శ

**శంకరపట్నం, జూలై 2 (ప్రజా జ్యోతి)**



శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ రైస్ మిల్ యజమాని గర్రెపల్లి,శంకర్ లింగం గారి తల్లి కీర్తిశేషులు గర్రెపల్లి రాజమ్మ ఇటీవల మరణించగా మంగళవారం గట్టు దుద్దెనపల్లి లో మృతురాలి కుటుంబీకులను బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతురాలి ఫోటోకు నివాళులర్పించి కుటుంబీకులకు మనోధైర్యాన్ని నింపి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ శంకరపట్నం మండలాధ్యక్షుడు బసవయ్య గౌడ్ కాంగ్రెస్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

ఇసుక ట్రాక్టర్, బైక్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది.. పెద్దపల్లి జిల్లా నీట్టూరు గ్రామ శివారు వద్ద ఈరోజు మధ్యాహ్నం ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఓ మహిళ దుర్మర ణం చెందింది.ఈ ప్రమాదంలో మృతురాలి భర్తకు తీవ్రగాయాలు కాగా స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం పెద్దపల్లి జిల్లా దవాఖానకు తరలించినట్లు తెలిసింది.. ట్రాక్టర్ అతివేగమే ప్రమాదా నికి కారణం కావచ్చుని భావిస్తున్నారు.ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉందనీ, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పత్తి విష్ణువర్ధన్ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు






● కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొన్నం

**జమ్మికుంట, జూలై 2 (ప్రజా జ్యోతి ) :**
హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు.. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని పత్తి విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి పి సి సి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని పత్తి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.. అనంతరం పత్తి కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉంటానని అధైర్య పడద్దని వారికి సూచించారు. చిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమైన విషయమని ఆయన పాత్రికేయుడుగా హుజురాబాద్ నియోజకవర్గం లోని వాళ్లు సమస్యలపై వార్తలు కథనాలు రాసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచారని వారు లేని లోటు తీర్చలేనిదని అన్నారు. అ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని విష్ణువర్ధన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

# ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించాలి





**ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి: ఏఐఎస్ఎఫ్**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్**
**జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరపు వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు..ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో మేరకు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం లోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు...ఈ సందర్భంగా రామారపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు ను కొన్ని పాఠశాలల్లో వేయడం లేదని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కోడిగుడ్డును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని కోరారు.. పాఠశాలలో అటెండర్, పీటీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం చేపట్టి మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చుడాలని వెంకటేష్ కోరారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షకార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, జూపాక శివమణి, మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, నాయకులు సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరా

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శ వారి విజ్ఞతకే వదిలేస్తా**
**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**
**జగిత్యాల ప్రతినిధి : జూలై 2 ( ప్రజాజ్యోతి ) :**
జగిత్యాల ప్రాంత అభివృద్ధి విషయం లో ముఖ్యమంత్రి తో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ లో చేరటం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని ముఖ్యమంత్రి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారని,ఆరు గ్యారంటీ లు అమలు చేస్తారు అని నమ్మకం ఉందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సహచరులు అందరి సహకారం ఉంటుందని జగిత్యాల పట్టణం లో ఎక్కడా లేని విధంగా 4500 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టమని డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాలు కల్పించడం లో కొంత ఆలస్యం అయ్యిందని ముఖ్యమంత్రి,మంత్రులు సహకారం తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు 32 కోట్ల 16 లక్షల నిధుల మంజూరుకు జీవో తీసుకురావడం జరిగిందని తెలిపారు. 20 వేల మంది బీద మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం ముఖ్యమంత్రి మంజూరు చేశారని అన్నారు. నాది రాజ కీయ కుటుంబం.. మా కుటుంబం లో మాకునూరి రంగ రావు,మాజీ మంత్రి చొక్కా రావు మా కుటుంబ సభ్యులు మంత్రులు,ఎమ్మెల్యే లుగా కొనసాగారని,గతంలో కాంగ్రెస్ అధికారం లో ఉంటే టిడిపి కి ఎల్ రమణ కు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారం లో ఉంటే బి అర్ ఎస్ పక్షాన పోటీ చేయటం జరిగిందని, నేను పోటీ చేసే నాటికి బి అర్ ఎస్ లో ఎంపిటీసీ, జడ్పీటీసీ ,కౌన్సిలర్ సభ్యులు ఎన్నికలకు అభ్యర్థుల కూడా లేరని మాజీ ఎంపీ కవిత సహకారం తో రాజకీయాలు రావడం జరిగిందని తెలిపారు. డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గురు గుత్తేదారులు వచ్చి వెళ్ళిపోతే...దగ్గరి వ్యక్తిని తీసుకువచ్చి పేద మధ్యతరగతి ప్రజల కోసం వాటిని పూర్తి చేయటం జరిగిందని,ప్రజా స్వామ్యం లో అధికార పక్ష పార్టీ తో పని చేయటం వల్ల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయటం సాధ్యం అవుతుందని అన్నారు. బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శ వారి విజ్ఞతకే వదిలేస్తా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన వారిని గతం లో బి అర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించలేదా అని వారిని ప్రశ్నిస్తున్నా ప్రజా స్వామ్యం లో హుందా తనం తో రాజకీయాలు చేయాలి బి అర్ ఎస్ వేదిక పై నన్ను విమర్శించిన ప్రతి ఒక్కరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి నాపై చేసిన తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్నా నా ఆర్థిక పరిస్థితి గురించి నాకు భయం లేదు..నా ఆర్థిక పరిస్థితి ప్రజలందరికీ తెలుసన్నారు సేవా భావం తోనే రాజకీయాలకి వచ్చా.... జగిత్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరటం జరిగింది అని అన్నారు.



## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన
# బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి మేంబర్ పత్తి కృష్ణారెడ్డి సోదరుడు పాత్రికేయుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంట మండల బీజేపీ నాయకులతో కలసి వారి కుటుంబ సభ్యులను పరామర్శచారు... ఈ సందర్భంగా గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా హుజురాబాద్ డివిజన్ పరిధిలో పాత్రికేయ రంగంలో పనిచేసి అనేక రకాల ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి, ప్రజల పక్షాన నిలబడే వారని కొనియాడారు. వారి మృతి పత్రిక రంగానికి,ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి దేవుడు మనో ధైర్యం కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మల్లేష్ జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఉడుగుల రవి కుమార్ తదితరులు ఉన్నారు

# సఫాయి అప్నావో బిమారీ భగావో

**కోరుట్ల జులై 02 (ప్రజాజ్యోతి)**



స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు సఫాయి అప్నావో బిమారీ భగావో కార్యక్రమంలో భాగంగా కల్లూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ నందు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి సఫాయి అప్నా భిమారి భగావో కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. దీనిలో భాగంగా పాఠశాలలు మరియు అంగన్వాడి సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సాధించడమే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యత పై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ ,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ కార్యాలయ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అండర్ 12 రన్నింగ్ లో ప్రథమ స్థానం సాధించిన హర్షవర్ధన్

## - రాష్ట్రస్థాయికి ఎంపికైన హర్షవర్ధన్
## - రాష్ట్రస్థాయికి ఎంపికవడం హర్షణీయం
## - శ్రీ భారతి పాఠశాల కరస్పాండెంట్ రమేష్

**మల్లాపూర్ జులై02,(ప్రజాజ్యోతి):**
మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్ధన్ రాజ్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 12 రన్నింగ్ పోటీల్లో ప్రథమ శ్రేణిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ భారతి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతోపాటు ఆటపాటల్లో సైతం రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఉపకరిస్తాయని విద్యార్థులందరూ ఫోన్లో నిమగ్నం కాకుండా క్రీడా ప్రాంగణాల వైపు దృష్టి మళ్లించాలని మా పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ రాజు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిందని అన్నారు. శ్రీ భారతి పాఠశాల



చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా లిఖించబడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులందరూ హర్షవర్ధన్ ఆదర్శంగా తీసుకొని క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇంచార్జ్ శివ చరణ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సింగిల్ విండో ప్రత్యేక మహాజన సభ

**రైతు బంధు పథకం పై రైతుల నుండి అభిప్రాయ సేకరణ**

**గంభీరావుపేట జులై 2 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట సింగల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాజన సభలో కే డీ సీ సీ బీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వాలు పని చేయాలి రైతుల అభిప్రాయాలు సేకరించడం అభినందనీయం రైతు బంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలి. రైతులకు పెట్టుబడి సాయం సమయానుకూలంగా అందించాలి. ఈసారి సమయానికి అందలేదు. పెట్టుబడి సాయం కాబట్టి రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టె సమయంలోనే అందించాలి. గత ప్రభుత్వం లో సమయానికి అందించడం వల్ల రైతులకు ఊరట కలిగింది.పరిమితి విషయం ప్రభుత్వమే ఆలోచించాలి.రైతుబంధు పథకాన్ని చిత్త శుద్ధి అమలు చేయాలి.రైతులను చిన్న చూపుతో చూడవద్దు.పెట్టుబడి సాయం పెంచి



సకాలం లో అందించాలని రైతులు అధిక సంఖ్యలో తమ అభిప్రాయలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు, సింగల్ విండో వైస్ చైర్మన్ రామానుజాగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, ఏ ఎం సీ మాజీ చైర్మన్ హన్మంతరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ లు, రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

**● తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**జమ్మికుంట, జులై2( ప్రజా జ్యోతి):**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుమిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా లో మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన మద్దతు ధరలు సహే తుకంగా లేవన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదని, వెంటనే ప్రకటించిన ధరలను సవరించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నిర్ణయించిన మద్దతు ధర



కేవలం ఐదు శాతం మాత్రమే పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 25 శాతం పెరిగాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి చూపిస్తుందని అన్నారు. పండించే అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని అన్నారు.. కూరగాయలకు కూడా మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు... రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, సహాయ కార్యదర్శి శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్,జక్కుల రమేష్, రావుల ఓదెలు, కుమార్, సమ్మయ్య, సంజీవ్, పోచయ్య, కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

# బదిలీ అయిన టీచర్లను వెంటనే రిలీవ్ చేయండి

**- ఎస్ టి యు**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
సుదీర్ఘకాలం బదిలీల కోసం వేచి చూసి, ప్రస్తుతం తాము పనిచేస్తున్న ప్రదేశం నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్ టి యు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి ఆర్ శ్రీనివాస్, కట్ట రవీంద్ర చారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంతర్గత రేషనలైజేషన్తో ఎస్ జి టి ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు చెప్పారు. రేషనలైజేషన్ ద్వారా బదిలీలు నిర్వహించినప్పటికీ, తిరిగి విద్యార్థుల సంఖ్య, రిలీవర్ పేరుతో వారు బదిలీ అయిన స్థానంలో చేరకుండా నిలువరించడం సమంజసం కాదన్నారు. వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, తగినంత మంది విద్యా వాలంటీర్లను నియమించి, బదిలీ అయిన టీచర్లను సత్వరం రిలీవ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియను వేగవంతం చేసి పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు లేకుండా చేయాలని కోరారు. ఒకవైపు జీరో పాఠశాలలు తెరిచే ప్రయత్నం చేస్తూ, మరోవైపు ఉపాధ్యాయుల సంఖ్యను కుదిస్తూ, జరిపిన రేషనలైజేషన్ విధానాన్ని వారు ఖండించారు.ప్రస్తుతం బదిలీ అయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని వారు కోరారు.

# ప్రజాప్రతినిధులకు వీడ్కోలు సమావేశం

**- హాజరైన నాఫ్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**
**- ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం**

**గంభీరావుపేట జులై 2 (ప్రజా జ్యోతి):**




పదవీ కాలం ముగిసిన సందర్భంగా గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. -ముఖ్య అతిథిగా నాఫ్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరయ్యారు. ప్రజాప్రతినిధులకు నాయకులు శాలువలతో సన్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ కరుణ, జెడ్పీటీసీ విజయ, వైస్ ఎంపీపీ లత, ఎంపీడీఓ రాజేందర్, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# లియో క్లబ్ నాయకునికి మల్టిపుల్ అవార్డు


**కోరుట్ల జులై 2 (ప్రజాజ్యోతి)**



లియో క్లబ్ మల్టిపుల్ 320 ఆధ్వర్యంలో నిర్వహించిన లియో మల్టికాన్ 2024 వేడుకలు హైదరాబాద్ లయన్స్ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 2023-2024 సంవత్సరంలో ద్వారా ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డు ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డును లియో ఎండి అమేర్ ను లియో మల్టిపుల్ వారు బహుకరించడం జరిగింది. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా లియో మల్టిపుల్ వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు

**ప్రజాజ్యోతి కరీంనగర్ రూరల్:**
కృతికా నక్షత్రం సందర్భంగా మంగళవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన శ్రీ వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ ధర్మాధికారి వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ విశేష స్వామివారలకు అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి





మొదటి పేజీ తరువాయి

మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాంచందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆడిటోరియం హాల్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు , రిసర్చ్ అధికారి డి. వరప్రసాద్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు.అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.రెవెన్యూ శాఖ, విద్యా శాఖ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు,ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, , ఈ డి – ఎస్.సి కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు. ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాత్రికేయులతో లిజాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాం చందర్ మాట్లాడుతూ భారతరాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఎస్సీలకు రావాల్సిన హక్కులు వారికి అందుతున్నాయా లేదా పరిశీలించి సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్స్ పట్టాలు అందించే అవకాశం పై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని, విదేశీ విద్య పథకం, గురుకుల పాఠశాలలో ఎస్సి విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాల, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పై రివ్యూ చేసామని తెలిపారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో సకాలంలో పరిష్కరించాలని, వీటిపై పార్లమెంట్ 2018 లో 18 ఏ సేక్షన్ కింద ఎస్సీలు అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు.అన్యాయం జరిగిన నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందని, దీనిని ప్రజలంతా గమనించాలని ఆయన కోరారు. గతంలో జరిగిన నేరెళ్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి నిష్పక్షపాత విచారణ మరోసారి నిర్వహించాలని సూచనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ వినోద్ సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రమేష్ రాజేశ్వర్ తహసిల్దార్లు జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలకు మోక్షం ఎప్పుడు

మొదటి పేజీ తరువాయి

అందుకే ఒక్కొక్కరి ఫైళ్ళు నాలుగైదు సార్ల రిజెక్ట్ చేస్తున్నారు. అన్ని కరెక్ట్ గా ఉన్న.. మండల ఆఫీసు నుంచి రిపోర్ట్ పాజిటివ్గ,పంపిన కలెక్టర్ లేదా సిసిఎల్ కార్యాలయం తిరస్కరించడం విశేషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కొత్త పాస్ పుస్తకం లో నమోదైన సర్వే నంబర్,భూమి.. ధరణి పోర్టులో భూమి లేకుండా పోవడం సర్వే నెంబర్ మిస్ కావడం టెక్నికల్ ప్రాబ్లం ప్రభుత్వ రికార్డులు ఒక్క సర్వే నంబర్లు భూమి కొద్ది విస్తీర్ణం పోయిన ఆ సర్వే నంబరు మిస్సవడం రెవెన్యూ అధికారులు రికార్డ్ సరి చేయకపోవడం వలన బాధితులు ఏండ్ల ఏండ్లు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ధరణిలోని రికార్డులు సరిచేస్తామన్న ఆప్షన్లో చూపించకపోవడం రైతుల భూ సమస్యలు పెండింగులో ఉంచుతన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి సిసిఎ వీడియో కాన్ఫరెన్స్ పెడితే వారం రోజులకు 32 జిల్లాలలో కలెక్టర్లు క్లియర్ చేసిన పైల సంఖ్య 24 వేల 7 78 మాత్రమే అందులో రిజెక్ట్ చేసినవే అత్యధికం ఇప్పటికీ రెండు లక్షల 34 వేల 626 దరఖాస్తులు వివిధ స్థాయిలో పెండింగ్లో ఉండడం విశేషం వీటిలో తాసిల్దారుల దగ్గర ఒక లక్ష 40 ఎనిమిది వేల 182 ఆర్డీవోల దగ్గర 53,478 అదనపు కలెక్టర్ల వద్ద 20,451 కలెక్టర్ల దగ్గర 12,405 వంతున పెండింగ్ లోను ఉన్నాయి ఇవి కూడా మరో వారం టైం ఇచ్చిన రిజెక్ట్ చేస్తారా రైతులకు ధరణి సమస్యలు పరిష్కారం చేసి న్యాయం చేస్తే బాగుంటుంది తాసిల్దార్లు,డిప్యూటీ తాసిల్దార్,కు రిజిస్ట్రేషన్ల మీదున్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై ఎందుకుంటుదని ఓ ఉన్నతాధికారి విమర్శించారు. అందుకే రికార్డులన్నీ చూసి రిపోర్ట్ రాసి ఓపికగా తీరిక వారికి ఎక్కడ ఉంటుందని అభిప్రాయం వినిపిస్తుంది. గత ప్రభుత్వంలో ధరిణి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు నిరాశకు గురయ్యారు కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ధరణి లోని భూ సమస్యలు మోక్షం కలుగుతుందని ఆశిస్తున్నారు.

## దళిత బంధు కోసం వినూత్నంగా నిరసన చేసిన జడ్పిటిసి

**రెండో విడత దళిత బంధు నిధుల ఫ్రీజింగ్ తీయాలి**
**జమ్మికుంట జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**

**జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విచిత్ర ఘటన చోటు చేసుకుంది. ఈ టర్మ్ లో చిట్టచివరి సమావేశం కావడంతో డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జమ్మికుంట జెడ్ పి టి సి సభ్యుడు డాక్టర్ శ్రీరాం శ్యామ్ వినూత్నంగా నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించాడు. రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ తన టీ షర్ట్ పై నినాదాలు రాయించుకుని సమావేశానికి హాజరయ్యారు. అయితే ఈ టీషర్టుతో మీటింగ్ హాల్ లోకి వెళ్లవద్దంటూ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జమ్మికుంట జడ్పీటీసీ సభ్యుడు సమావేశం ఎంట్రన్స్ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ తనిఖీ కేంద్రం ముందు నిల్చుండిపోయారు. గత ప్రభుత్వం ఉప ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసి దళితులకు రూ. 10 లక్షల సాయం అందించిందని, అయితే రెండో విడుత నిధుల విత్ డ్రా కి ఉన్న ఫ్రీజింగ్ ను ఎత్తి వేయాలని శ్రీరాం శ్యాం డిమాండ్ చేశారు. తాను ప్రజా స్వామ్య బద్ధంగా చేస్తున్న డిమాండ్ ను టీ షర్టుపై రాయించుకుని వచ్చినందుకే జడ్పీ మీటింగుకు అటెండ్ అయ్యేందుకు అనుమతించడం లేదని ఆయన ఆరోపిస్తున్నారు.. పోలీసులు కావాలనే తనను అడ్డుకుంటున్నారని ఇది సరైన పద్దతి కాదని వ్యాఖ్యానించారు. టీషర్టులపై డిమాండ్లను ప్రదర్శిస్తూ లోకసభ, శాసనసభల్లోకి సభ్యులు వెల్లిన సందర్భాలు ఉన్నప్పటికీ కరీంనగర్ జడ్పీ మీటింగుకు మాత్రం నో ఎంట్రీ చెప్పడం ఏంటో అర్థం కావడం లేదని శ్యాం వాపోయారు. దళితుల వాయిస్ ని జడ్పీ సర్వ సభ్య సమావేశంలో వినిపించేందుకు అర్హత లేనట్టుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమో అదికారులకే తెలియాలన్నారు..



## విధుల పట్ల అధికారులు అంకిత భావంతో పనిచేయాలి




హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
ఎంపీటీసీల ఆత్మీయ సన్మాన కార్యక్రమం...
సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు రుణపడి ఉంటాం...
మండల ఎంపిటిసి సభ్యులు...

**కోనరావుపేట జులై 2 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీల ఆత్మీయ సన్మాన కార్యక్రమం, సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికీ దక్కదని అన్నారు.మనం పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి వీడ్కోలు సమావేశం వరకు చేసిన మంచి పనులే మనకు సంతృప్తిని ఇస్తాయని, ప్రజలు ఇచ్చిన పదవికి ఎంతవరకు న్యాయం చేశామని మనకు తెలియడానికి వీడ్కోలు సమావేశంలో ఇతరులు మన కోసం మాట్లాడిన మంచి మాటలు, శాలువాలు, దండలు,వారు చేసిన సన్మానాలే మనకు నిదర్శనమని తెలిపారు. తాను 1995 నుండి ఎంపీటీసీ సభ్యుడిగా రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టానని,నేడు వేములవాడ శాసన సభ్యునిగా ప్రభుత్వ విప్ గా ప్రజల సహకారంతోనే ఎన్నికయ్యానని అన్నారు. ఎన్నికైన ప్రాంతానికే సేవలందించడమే కాకుండా ఇతర ప్రాంతాలకు సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. కష్టపడి పని చేస్తే దక్కని అంటూ ఏదీ లేదని, ఎన్నిసార్లు ఓడిపోయిన ప్రయత్నిస్తూనే ఉండాలని అన్నారు.సామాజిక సేవలో భాగంగా తప్పిదములు జరిగినప్పుడు ప్రశ్నించే తత్వాన్ని కూడా అలవర్చుకోవాలని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతోనే మమేకమై ఉండాలని సూచించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంపీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా చేసి నిధులను కేటాయించలేదని, ఎన్నికైన సభ్యులకు సరైన హోదాను కూడా కల్పించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చట్టాలను మార్చి ఉన్నతమైన హోదాను కల్పిస్తామని పేర్కొన్నారు. జరిగిన సర్వసభ్య సమావేశానికి నిర్లక్ష్యం వహించి సభకు హాజరు కాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. రెండు రోజుల్లో ఎంపీటీసీల పదవీకాలం కూడా ముగియడంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు లోటుపాట్లు లేకుండా సేవలందించారని అధికారులను ఆదేశించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాదిరిగా అధికారులు వ్యవహరించకూడదని, ప్రభుత్వం మారిందని పాలన మారిందని విషయాన్ని అధికారులు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలందరికీ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత శ్రీనివాస్,ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహణ పై సీపీ సమీక్ష





**రామగిరి, జూలై 02 (ప్రజాజ్యోతి) :**
ఈ నెల 1 నుండి 31వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహణపై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తో మంగళవారం సీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచి, గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలన్నారు స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించి, ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లలను గుర్తించి వారిని సంబంధిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలన్నారు. ప్రతి షాపుల వద్ద “%చీశీ జప్త్రఅశ్రీన ఝఎశీబతీ ఖతీవ వఎజూశ్రీశీఎవన ష్త్రవతీవ%” బోర్డ్స్ ఏర్పాటు చేపించాలన్నారు. బాల్య వివాహాల చేయడం నేరంమని, బాల్య వివాహలపై అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో పని చేసిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హొమ్ కు పంపించడం చేయాలని అన్నారు. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి “దర్పన్” అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని, ముస్కాన్-ఎక్స్ ఆపరేషన్ లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. విరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీపీ ఏం.శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసియస్ ఏసీపీ వెంకటస్వామి, పెద్దపల్లి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీధర్, మంచిర్యాల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వహీద్,మంచిర్యాల డీడబ్ల్యుఓ చిన్నయ్య, మంచిర్యాల డీఏమ్మెహెచ్ఓ వినీత, డిప్యూటీ.డీఏమ్మెహెచ్ఓ పెద్దపల్లి కృపరాణి, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ బి సత్య ప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి : జులై 2 ( ప్రజాజ్యోతి ):**
జగిత్యాల జిల్లా మెట్ పల్లిలోని , మేట్ పల్లి -4 అనే అంగన్ వాడి కేంద్రాన్ని కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధ్భంగా అంగన్ వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదు లు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్ వాడి లో ఇచ్చే గుడ్డు నాణ్యత ను స్వయంగా పరిశీలించారు,మరియు ప్రి స్కూల్ పిల్లల హాజరు, గర్భిణిలు, బాలింతల హాజరు నమోదు లు , %చీయి% మొబైల్ యాప్ లో పరిశీలించారు. అంతే కాకుండా అంగనీ వాడి కేంద్రములో ఉన్న పిల్లల ,ఎత్తుల ,బరువులు స్వయంగా పరిశీలించారు. మొబైల్ యాప్ లో , లోప పోషణ ఉన్న పిల్లలు ఎవరు ఉన్నారో యాప్ లో చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి అడిగారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన పిల్లల ఎత్తులు, బరువులు నమోదు చేయాలని సర్వే లోని తేడాలు ఉండరాదని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు. గ్రామాలలో ,గ్రామ పంచాయితి సిబ్బంది అంగన్ వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి , ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వాణి శ్రీ , %=ఙూ%, మున్సిపల్ కమిషనర్, ,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారం

**భవిష్యత్తులో స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యం.. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**జడ్పీ చైర్ పర్సన్, జడ్పిటిసి, ఎంపీపీలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం.**





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న జడ్పీ చైర్ పర్సన్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జడ్పి కోఆప్షన్ మెంబర్లకు కరీంనగర్ లోని జడ్పీ కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు సంవత్సరాల ప్రజా జీవితంలో నిధులు ఉన్నా లేకున్నా అనేక కష్టాలు వచ్చినా, ప్రజా సమస్యలు పరిష్కరించి ఎంపీపీలు జడ్పిటిసిలు మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. ఎంపీపీలు, జడ్పిటిసిల పదవీకాలం ముగిసినా ప్రజా జీవితంలో మీరు మళ్ళీ ఏదో పదవిలో ఎన్నికై ప్రజలకు సేవలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయ కతీతంగా సహృద్భావ వాతావరణంలో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. మీరంతా భవిష్యత్తులో మరిన్ని పదవులు సాధించే అవకాశం ఉందని చెప్పారు. కొన్ని సమస్యలు పరిష్కారం కానీ ఉన్నా వాటిని మళ్లీ పరిష్కరించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జడ్పీ చైర్మన్ గా తన రాజకీయ గురువు జువ్వాడి చొక్కా రావు పని చేశారని, తర్వాత అనేకమంది పనిచేశారని తెలిపారు. పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ స్థానిక సంస్థలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని కోరారు. తన భర్త ప్రోత్సాహంతోనే రాజకీయాల్లో ఇంత దూరం వచ్చానని పేర్కొన్నారు. ఐదేళ్ల పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి, వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు, జడ్పిటిసిలు ఎంపీపీలు జడ్పి కోఆప్షన్ సభ్యులను మంత్రి ఘనంగా సన్మానించారు. అంతకు ముందుకు జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జడ్పి సీఈవో శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలెర్ట్ : ఫోన్ పే, గూగుల్ పే లో కరెంట్ బిల్ కడుతున్నారా..?

**విద్యుత్ శాఖ ఏఈ సంపత్ రెడ్డి**

**శంకరపట్నం, జులై 2(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు టీజీ ఎస్పీ డీసీఎల్ (TGSPD-CL) కీలక సూచన చేసింది. రిజర్వ్ బ్యాంక్ (RBI) ఆదేశాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్లయిన ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే, గూగుల్ పే, బ్యాంకుల ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపులు నిలిపివేసినట్లు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులు నేటి నుంచి TGSPDCL మొబైల్ యాప్ ద్వారానే నెలవారీ కరెంట్ బిల్లులు చెల్లించాలని విద్యుత్తు వినియోగదారులను కోరారు.

# ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**జగిత్యాల ప్రతినిధి : జులై 2 ( ప్రజాజ్యోతి ):**




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసాలకు గురవుతున్నారని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపించినట్లే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంతాలో నడుస్తూ హామీల నెరవేర్చకుండా మోసం చేస్తుందని,దీనికి నిరసనగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (%ూదీవూ%) నిరుద్యోగుల తరవున జగిత్యాల కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ గ్రూప్ అండ్ ఫీలింగ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని అదేవిధంగా గ్రూప్-2,గ్రూప్-3 నోటిఫికేషన్లు అదనంగా పోస్టులను పెంచాలని 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల్లో భాగంగా హామీలు ఇచ్చినటువంటి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని విద్యార్థులకు నిరుద్యోగులను నమ్మించి తాను గద్దెనెక్కి విద్యార్థులను నిరుద్యోగులను విస్మరించి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. నిరుద్యోగ వ్యతిరేక పాలనకు అంతమొందించి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని లేని పక్షంలో ఏబీవీపీ ఉద్యమాలకు రూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జగిత్యాల నగర కార్యదర్శి రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనువాడ నందు, మాడవేణి సునీల్, జోనల్ ఇన్చార్జ్ ప్రశాంత్, సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.

## 5న కలెక్టరేట్ ముట్టడిని

# విజయవంతం చేయాలి

**ఏఐటీయూసీ నాయకులు**



**గోదావరిఖని , జులై 2 (ప్రజాజ్యోతి)**

బొగ్గు బ్లాక్ ల వేలానికి వ్యతిరేకంగా ఈనెల 5న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం విజ్ఞప్తి చేశారు.మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా రీజనల్ ల్యాబ్ ఎక్స్ ప్లోరేషన్ ఉద్యగుల ను కలిసి మాట్లాడారు.జూలై 5 నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.రీజనల్ ల్యాబ్, ఎక్స్ ప్లోరేషన్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, ఎం.సత్యనారాయణ,దాతు సత్యనారాయణ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి





**అమ్మ అధర్శ పాఠశాల పనుల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల ప్రతినిధి : జులై 2 ( ప్రజాజ్యోతి ) :**

మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెట్ పల్లి మున్సిపాలిటి లో డ్రైనేజి వ్యవస్థను, ముంపు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజి వ్యవస్థను శుభ్రంగా ఉంచుటకు ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నూతనంగా జరుగుతున్ననిర్మాణ పనులను నాణ్యమైనవిగా ఉండే విధంగా చూడాలని అలాగే పనులను వేగవంతం చేయాలని %జుజు ూజుఔ×ఞజ% అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్. డి. ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీయల్ స్కూల్‌కి

# స్థలం పరిశీలించిన కలెక్టర్ బి సత్య ప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి : జులై 2 ( ప్రజాజ్యోతి ) :**



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గుర్తించిన 20 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గుర్తించిన 20 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్ తొ కలిసి పరిశీలించారు. గుర్తించిన భూమికి సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ఆర్డీవో ని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఎమ్మార్వో, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సైడ్ రోడ్డు వేసి మరో సైడ్ రోడ్డు వెయ్యని వైనం






**మాక్లూర్,ప్రజాజ్యోతి,జులై 02**

చిక్లీ,జన్నేపల్లి మధ్య గల పెద్ద వాగు బ్రిడ్జి పై ఒక్క సైడ్ సీసీ రోడ్డు వేసి మరో సైడ్ సీసీ రోడ్డు వేయలేదు.మరో సైడ్ వేయని రోడ్డు పై గుంతలు పడటంతో ఒక్క సైడ్ వేసిన సీసీ రోడ్డు పైనే వాహన దారులు వెళ్ళడం జరుగుతుంది. దీనితో వలువురికి తీవ్రగాయాలయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడుతుండడంతో బ్రిడ్జి పై గుంతలు పడటంతో వర్షపు నీరు రోడ్డు పైనే ఉంటుంది.ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు వేయాలని వాహనదారులు,ప్రయాణికులు కోరుతున్నారు.

## మండల విద్యాధికారిగా ఎం మధుసూదనాచారి

**శంకరపట్నం, జూలై 2 (ప్రజా జ్యోతి)**

శంకరపట్నం మండల విద్యధికారిగా మంగళవారం నాడు మండల విద్యాధికారి కార్యాలయంలో జిల్లా విద్య అధికార ఆదేశాల మేరకు,ఎం మధుసూదనాచారి బాధ్యత తీసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయు రాలు పాఠశాలలోని విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుంచే విధంగా ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాధ్యతా తీసుకోవాలని పేర్కొన్నారు.



# ఆడపిల్లల ఆత్మరక్షణకు తైక్వాండో శిక్షణ



**సిరికొండ జూలై 2 (ప్రజా జ్యోతి):**

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలకు ఆడపిల్లలు బలవుతున్నారని, పాఠశాలలకు వచ్చే ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం పీఎం శ్రీ పథకంలో భాగంగా ఆడపిల్లలు తమ ఆత్మ రక్షణ కోసం తమని తాము కాపాడుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం (తైక్వాండో) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ పాల శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆడపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.